# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం        తెలుగు దినపత్రిక

సంపుటి :02    సంచిక :67  గురువారం  04-12-2025    పేజీలు:4    వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో


- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..

## తొలి విడత సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు..

- సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
- తొలి విడత పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఈ ఎన్నికలకు 30 గుర్తులను కేటాయించిన ఈసీ




**ఏకగ్రీవాల కోసం**

తెలంగాణ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గుర్తులు లేకుండానే అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. అయితే మొదటి విడత పోలింగ్‌కు సంబంధించి డిసెంబర్ 3 వరకు ఉన్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో.. పోటీలో మిగిలిన వారికి గుర్తుల కేటాయించారు. తెలుగు అక్షర క్రమం ఆధారంగా గుర్తులు కేటాయించారు. ఈ ఎన్నికల కోసం రోజువారీ వినియోగించే వస్తువులకు సంబంధించిన 30 గుర్తులను ఎన్నికల సంఘం కేటాయించింది. తెలంగాణ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడాని, ఏకగ్రీవాల కోసం అభ్యర్థులు నానా ప్రయత్నాలు చేస-న్నారు. కాగా, పార్టీలతో సంబంధం లేకుండా నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన విజయవంతంగా పూర్తయ్యాయి. తాజాగా సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ఖరారు చేసింది ఎన్నికల సంఘం. షెడ్యూల్ ప్రకారం మొదటి విడతలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు.. డిసెంబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఈ గడువు ముగియడంతో.. పోటీలో మిగిలిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభం అయింది. మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఇప్పటికే రెండు దశల నామినేషన్ల ప్రక్రియ పూర్తైంది. తొలి విడతలో డిసెంబర్ 11న జరిగే పోలింగ్‌కు అభ్యర్థులకు గుర్తులు కేటాయించింది ఎన్నికల సంఘం. దీంతో సర్పంచ్ అభ్యర్థులు వారి గుర్తులను ప్రచారం చేసుకునేందుకు, తమ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరేందుకు రెడీ అవుతున్నారు. కాగా, మూడో ఎన్నికలకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రెండో విడత పోలింగ్ డిసెంబర్ 14న, మూడో విడత పోలింగ్ డిసెంబర 17న జరగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీచేసే అభ్యర్థులకు.. గుర్తులను పూర్తిగా తెలుగు అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాల్లో తమ పేరును ఎలా పేర్కొంటే.. దాని ఆధారంగా కేటాయింపు ఉంటుంది. పేరులోని మొదటి అక్షరం ఆధారంగానే గుర్తులను కేటాయిస్తారు. ఉదాహరణకు, 'అరవింద్' అనే పేరుతో నామినేషన్ వేసిన వారికి.. 'వాణి' అనే పేరుతో నామినేషన్ వేసిన వారి కంటే ముందుగా గుర్తును ఇస్తారు. అంటే పేరుకు ముందు భాగంలో ఉన్న అక్షరం ప్రకారమే గుర్తుల కేటాయింపు జరుగుతుంది. అయితే బ్యాలెట్లలో తమ పేరు టాప్‌లో కనిపించాలని అభ్యర్థులు కొందరు తమ ఇంటిపేరును ముందుగా.. తర్వాత తమ పేరను నమోదు చేసుకుంటారు. మరోవైపు, సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం 30 ప్రత్యేక గుర్తులను కేటాయించింది ఎన్నికల సంఘం. ఈ గుర్తుల్లో ప్రాధాన్యత క్రమంలో ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్‌పేస్టు, స్పానర్ (పానా), చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్‌హ్యాండిల్, టీ జల్లెడ, మంచం, టేబుల్, బ్యాటరీ లైట్, బిస్కెట్, వేణువు, చెప్పులు, గాలి బుడగ, క్రికెట్ స్టంప్స్ వంటి నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులకు సంబంధించిన గుర్తులు కేటాయించింది. సర్పంచ్ అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను గులాబీ రంగు బ్యాలెట్ పేపర్‌పై ముద్రిస్తారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం...




గుడిబండ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏడవ వార్డు మెంబర్ ఏకగ్రీవం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 03 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ ఏన్ని కలలో 7వ వార్డు ఎస్సీ మహిళకు కేటాయించగా ఆ స్థానం నుంచి పోటీ చేసి ఏక గ్రీవంగా ఏన్నికైన చుక్కా సుహాసినికి కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జిల్లా నరసింహారెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయాని కీ సహకరించిన వారు కుక్కడపు సైదులు, గుడిబండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీ, మందుల నాగయ్య , బత్తుల నర్సిరెడ్డి, మాదాసు శీను, దార ప్రేమ్ చంద్, పెరమాల వెంకటేశ్వర్లు, మహమ్మద్ యాకూబ్, ఎండి రఫీ, మాదాసు నాగరాజు, నూకతోటి రామదాసు, దార ప్రవీణ్, నూకతోటి గణేష్ , ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏకీగ్రీవంగా ఎన్నుకోబడిన చుక్క సుహాసిని కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐ బొమ్మ రవి దారిలో మరికొందరు..

సినిమా పైరసీకి పాల్పడిన 'ఐ బొమ్మ' రవి అరెస్టు తర్వాత.. అతని మార్గాన్ని అనుసరించడానికి మరికొందరు సిద్ధమవుతున్నారని పోలీసులు గుర్తించారు. కొత్తగా విడుదలైన సినిమాలను రికార్డ్ చేసి, సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్న వారిపై సైబర్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాంకేతికతను ఉపయోగించి సినిమా పైరసీకి పాల్పడిన 'ఐ బొమ్మ' రవి అలియాస్ ఇమ్మడి రవి అరెస్టు తర్వాత సోషల్ మీడియాలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు.. గతంలో వెబ్‌సైట్‌లో ఉచితంగా సినిమాలు చూసిన వారి నుంచి రవికి అనుకూలంగా సానుభూతి వ్యాఖ్యానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో రవి అనుసరించిన మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధవ-ఎవుతున్న కొత్త వ్యక్తుల గురించి పోలీసు ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవి అరెస్ట్‌ను అదునుగా తీసుకుని.. అతని పంథాలోనే పైరసీ కార్యకలాపాలను కొనసాగించేందుకు మరికొందరు సిద్ధమవుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీసులు జరిపిన సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా.. కొందరు వ్యక్తులు ఓటీటీ వేదికలు, థియేటర్లలో కొత్తగా విడుదలైన సినిమాలు, వెబ్ సిరీస్‌లను రికార్డ్ చేసి వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నట్టు గుర్తించారు. రవి అనుసరించిన విధానం కూడా పోలీసుల విచారణలో స్పష్టమైంది. అతను ఓటీటీ సర్వర్లను హ్యాక్ చేయకుండా కేవలం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న పైరసీ సినిమాలను కొనుగోలు చేసి వాటిని తన డొమైన్లలో అప్‌లోడ్ చేశాడు. ఈ అప్‌లోడ్ ప్రక్రియకు వినియోగదారుల ట్రాఫిక్‌ను పెంచేందుకు అవసరమైన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను జతకూర్చినట్లు రవి వెల్లడించాడు. ఇప్పుడు రవి అరెస్టు కాగా.. 'ఐ బొమ్మ' అనే పేరుతో డబ్బు సంపాదించవచ్చని భావించిన మరికొందరు పైరసీ సినిమాలను అప్‌లోడ్ చేసేందుకు ఆన్‌లైన్‌లో మార్గాల కోసం పరిశీలిస్తున్నారని పోలీసు అధికారులు తెలిపారు. ముఖ్యంగా.. ఐ బొమ్మ, బప్పం వంటి వెబ్‌సైట్లను తొలగించిన తర్వాత.. అవే పేర్లు గల డొమైన్లను కొనుగోలు చేసేవారు పెరిగారు. అంటే.. పాత డొమైన్ పేరుకు ఒకటి, రెండు అక్షరాలు మార్చి చాలా సింపుల్‌గా వాటినే పోలి ఉండేలాగా కొత్త వెబ్‌సైట్లను ప్రారంభించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సైబర్ క్రైమ్ అధికారులు తెలిపారు.



## మార్కెట్లో కనిపించే "ఓ ర్ స్ ల" తాగుతున్నారా..




తెలంగాణ రాష్ట్రంలో నకిలీల దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది. రోజువారీ జీవితంలో ఉపయోగించే ఉప్పు, పప్పు, పసుపు, కారం, నూనె, బియ్యం, అల్లం వంటి నిత్యావసర వస్తువులు సహా.. తాగే నీళ్ల వరకు కూడా కల్తీ కనిపిస్తోంది. ఆహార నాణ్యత, భద్రత ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వాలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం దాడులు చేస్తున్నా.. ఈ అక్రమ వ్యాపారం ఆగడం లేదు. తాజాగా ఓఆర్ఎస్ పాకెట్స్‌లో కూడా నకిలీ రాజ్య మేలుతోంది. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ కల్తీ వస్తువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రాషన్ సొల్యూషన్) పాకెట్స్ విక్రయాలు అడ్డూ అదుపు లేకుండా సాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మెడికల్ షాపులు, ఫార్మా స్టోర్లలో బహిరంగంగానే ప్రమాదకరమైన ఈ నకిలీ ఉత్పత్తులను అమ్ముతున్నారు. ముఖ్యంగా.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబల్యూ హ్ ఓ) ఫార్ములా ప్రకారం తయారైన ఓఆర్ఎస్ మాత్రమే అమ్మకాలు జరపాలి. కానీ..

2

## రైతుల అకౌంట్లోకి 48 గంటల్లో డబ్బులు జమ..

వరి ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 41.6 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి.. 48 గంటల్లోనే రూ. 7,887 కోట్లను 7.5 లక్షల మంది రైతులకు చెల్లించామని ఆయన ప్రకటించారు. సన్న రకాలకు అదనంగా రూ. 314 కోట్ల బోనస్ చెల్లించారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలో సేకరణ నాలుగు రెట్లు (4X) అధికంగా ఉంది. ఈ వేగవంతమైన చెల్లింపుల ప్రక్రియ రైతులకు ఎంతో ఉపశమనాన్నిచ్చింది. తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం సేకరణలో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. వరి ధాన్యం సేకరణలో ప్రభుత్వం అనుసరిస్తున్న వేగవంతమైన విధానాలు, రైతులకు సకాలంలో చెల్లిస్తున్న ప్రోత్సాహకాల కారణంగా ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో వరి సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా.. పారదర్శకంగా జరుగుతోందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 41.6 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం విజయవంతంగా సేకరించింది. సేకరించిన ధాన్యానికి సంబంధించిన రూ. 7,887 కోట్లను రైతులకు కేవలం 48 గంటల్లోనే చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,401 కొనుగోలు కేంద్రాల (ప్ ప్ సి స్) ద్వారా సుమారు 7.5 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరింది. ప్రభుత్వం సన్న రకాల వరి ధాన్యానికి అదనంగా రూ. 314 కోట్ల బోనస్‌ను చెల్లించింది.

2

# మార్కెట్లో కనిపించే "ఓ ర్ స్ ల" తాగుతున్నారా..




మార్కెట్‌లో అనేక కంపెనీలు తమ ఫ్రూట్ జ్యూస్‌లు, ఎనర్జీ డ్రింకులకు 'ఓఆర్ఎస్' అనే పేరును జత చేసి విక్రయిస్తున్నాయి. దీంతో అసలు ఓఆర్ఎస్ ఏదో, నకిలీది ఏదో తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ప్ స్ స్ ఆ ఐ) గతంలోనే తీవ్రంగా స్పందించింది. ఫుడ్ ఐటమ్స్ పైనా, ఫ్రూట్/ఎనర్జీ డ్రింకులపైనా 'ఓఆర్ఎస్' పదం వాడొద్దని, తక్షణమే వాటి అమ్మకాలను నిలిపివేయాలని అక్టోబర్ నెలలోనే ఎఫ్ఎస్ఎస్ఏఐ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా అమ్మకాలు ఆగకపోవడంతో.. నవంబర్ 14న మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా 'ఓఆర్ఎస్' పేరుతో కూల్ డ్రింక్స్, జ్యూస్‌లు ఎక్కడ కనిపించినా.. వాటిని వెంటనే సీజ్ చేయాలని, ఆయా కంపెనీలపై ఫుడ్ సేఫ్టీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాల ఫుడ్ సేఫ్టీ కమిషనర్లను ఆదేశించింది. కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. మన రాష్ట్రంలో మాత్రం నకిలీ ఓఆర్ఎస్ అమ్మకాలు జోరుగా కొనసాగుతుండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. నకిలీ ఓఆర్ఎస్ అమ్మకాలను అరికట్టాల్సిన రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని, కేంద్రం మార్గదర్శకాలను వారు విస్మరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి, డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) అయినప్పుడు కేవలం ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను పునరుద్ధరించే అసలు ఓఆర్ఎస్‌నే తీసుకోవాలి. అధిక చక్కెర ఉండే నకిలీ ఫ్రూట్ డ్రింకులను ఓఆర్ఎస్‌గా వాడటం వల్ల డయేరియా వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

# రైతుల అకౌంట్లోకి 48 గంటల్లో డబ్బులు జమ..



ఇది రైతులను మరింత నాణ్యమైన పంటలు పండించేలా ప్రోత్సహిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రోత్సాహం ప్రకటించిన దగ్గర నుంచి కూడా తెలంగాణలో సన్న రకం వరి పంట సాగు విపరీతంగా పెరిగిపోయింది. ధాన్యం సేకరణలో తెలంగాణ సాధించిన పురోగతిని.. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే దాని విస్తృతి (స్కేల్) స్పష్టంగా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు 11.2 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారు. ఏపీలో 1.7 లక్షల మంది రైతులకు కలిపి రూ. 2,830 కోట్లు చెల్లించారు. తెలంగాణలో ధాన్యం సేకరణ, చెల్లింపుల ప్రక్రియను ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే నాలుగు రెట్లు అధికంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వరి సేకరణలో వేగం.. పారదర్శకత, సకాలంలో చెల్లింపుల ద్వారా రైతులకు అండగా నిలుస్తూ.. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయి.

## బరువు తగ్గాలంటే బ్రేక్‌ఫాస్ట్



షుగర్ ఉన్నవారు ప్రతీ విషయంలోనూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. తినే ఆహారం నుంచి తాగే డ్రింక్స్ వరకూ ప్రతీది కూడా సరైనవి మాత్రమే తీసుకోవాలి. ఇక వారు బరువు తగ్గాలనుకుంటే ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో తెలుసుకోవాలి. అలాంటి ఫుడ్ తీసుకుంటేనే బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. మరి అవి ఏ ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకుని వాటిని మీ డైట్‌లో యాడ్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు. మనం బరువు తగ్గాలనుకున్నప్పుడు ఎలా పడితే అలా ట్రై చేస్తే రిజల్ట్ ఉండదు. దానికంటూ ప్రత్యేకమైన డైట్ ఉంటుంది. అయితే, నార్మల్‌గా బరువు తగ్గాలనుకోవడం వేరు. షుగర్ ఉన్నవారు బరువు తగ్గాలనుకోవడం వేరు. అలాంటివారు ముందుగా కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అప్పుడే బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. రెగ్యులర్‌గా డైట్ చేసినట్లుగా కాకుండా, అలాంటి ఫుడ్స్ కాకుండా సరైన విధమైన డ్రింక్స్, ఫుడ్స్ తీసుకోవాలి. అలాంటి డైట్ గురించి న్యూట్రిషనిస్ట్ నేహా చెబుతున్నారు. మార్నింగ్ తీసుకునే డ్రింక్స్ నుండి రాత్రి వరకూ డిన్నర్ వరకూ ఎలాంటి ఫుడ్ తీసుకుంటే షుగర్ ఉన్నా త్వరగా బరువు తగ్గుతారో ఇప్పుడు చూద్దాం.

# తెలంగాణలో భూములు ఉన్న వారికి శుభవార్త..

**ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రారంభం**

తెలంగాణ రాష్ట్రంలో భూవివాదాలు తగ్గించి.. పారదర్శకత పెంచేందుకు 'భూభారతి' విధానంలో కఠిన నిబంధనలు పెట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణిలోని సీక్రెట్ లాకర్లను తెరిచి.. 9 లక్షల ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా ఉండేలా భూభారతిని రూపొందించారు. భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని.. సర్పంచ్ ఎన్నికల తర్వాత గ్రామాల్లో పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. 111 జీవో పరిధిలో కూడా చట్టబద్ధంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భూరికార్డుల నిర్వహణను మరింత పారదర్శకంగా.. పటిష్టంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన 'భూభారతి' విధానంలో కఠినమైన నియమ నిబంధనలను పొందుపరిచామని రెవె-న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి, భూవివాదాలు న్యాయస్థానాలకు వెళ్లకుండా నివారించడానికి ఉద్దేశించిన అంశాలను వివరించారు ధరణి పోర్టల్‌లో గత ప్రభుత్వం దాచిన అనేక 'సీక్రెట్ లాకర్లను' కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిచి.. భూరికార్డుల సమస్యలను వెలికి తీసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన 9 లక్షల ఫిర్యాదులలో చాలా వరకు న్యాయపరమైన అంశాలు ఉన్నవాటిని పరిష్కరించామని పొంగులేటి తెలిపారు. ఈ చారిత్రక ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ భూభారతి ద్వారా మరింత సులభతరం కానుంది. భూభారతిని రూపొందించడంలో తమ లక్ష్యం.. ప్రతి చిన్న విషయానికి భూవివాదాలు కోర్టులకు వెళ్లకుండా అడ్మినిస్ట్రేటివ్ స్థాయిలో పరిష్కారం చూపించడమేనని మంత్రి స్పష్టం చేశారు. భూభారతి విధానంలో అత్యంత కీలకమైన అంశం భూధార్ కార్డుల జారీ. భూమికి సంబంధించిన సమగ్ర వివరాలు కలిగిన ఈ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. సమగ్ర సర్వే ద్వారా అన్ని భూములను అధికారిక రికార్డుల్లోకి ఎక్కించిన తర్వాత.. స్థానిక సంస్థల ఎన్నికలు (సర్పంచ్ ఎన్నికలు) పూర్తయిన వెంటనే గ్రామాల్లో భూధార్ కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. ఎవరి పేరుపై భూమి రిజిస్టర్ అయి ఉంటుందో వారికి ఈ కార్డులను పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్‌లోని హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరిరక్షణ కోసం ఉద్దేశించిన జీవో 111 పరిధిలో కూడా ప్రభుత్వం చట్టబద్ధంగానే వ్యవహరిస్తుందని.. ఈ ప్రాంతాల అభివృద్ధిపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. చివరగా.. తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేసిన మంత్రి, నిజం నిలకడ మీద తెలుస్తుందని స్పష్టం చేశారు. భూరికార్డుల విషయంలో పారదర్శకత కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు.






# దక్షిణాఫ్రికాపై విరాట్ కోహ్లీ వీర బాదుడు..



- విరాట్ కోహ్లీ బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు
- 53వ వన్డే సెంచరీ కొట్టిన కింగ్ కోహ్లీ
- హార్ట్ ఎమోజీతో స్పందించిన అనుష్క శర్మ

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వన్డేల్లో బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు కొట్టాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో 90 బంతుల్లో శతకం కొట్టాడు. రాంచీలో జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లీ మూడంకెల మార్కు ను చేరుకోవడం గమనార్హం. మరోవైపు దక్షిణాఫ్రికాపై విరాట్‌కు ఇది వరుసగా మూడో సెంచరీ కావడం గమనార్హం. వన్డే ప్రపంచకప్ 2023లో ఆ జట్టుతో మ్యాచ్‌లోనూ కోహ్లీ శతక్కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. వరుసగా రెండో వన్డే శతకం సాధించాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం రాంచీలో జరిగిన తొలి వన్డేలో శతక్కొట్టిన కోహ్లీ.. తాజాగా రాయ్‌పూర్‌లో జరుగుతున్న రెండో వన్డేలోనూ మూడంకెల మార్కు చేరుకున్నాడు. దీంతో వరుసగా రెండో వన్డే సెంచరీ సాధించాడు. అంతేకాకుండా దక్షిణాఫ్రికాపై వన్డేల్లో వరుసగా మూడో సెంచరీ నమోదు చేశాడు. రాయ్‌పూర్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో కోహ్లీ.. రోహిత్ శర్మ (14) ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చాడు. తొలి బంతి నుంచి ఆత్మవిశ్వాసంతో కనిపించిన విరాట్.. అదే జోరు కొనసాగించాడు. సింగిల్స్, డబుల్స్, ఫోర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతడికి రుతురాజ్ గైక్వాడ్ కూడా తోడయ్యాడు. దీంతో టీమిండియా స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే 90 బంతుల్లోనే మూడంకెల మార్కు అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇది 84వ సెంచరీ. ఇక తాజా సెంచరీతో కోహ్లీ మరో రికార్డు సాధించాడు. దక్షిణాఫ్రికాతో వన్డేల్లో వరుసగా మూడో సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌కు ముందు చివరిసారి దక్షిణాఫ్రికాతో.. వన్డే ప్రపంచకప్ 2023లో కోహ్లీ ఆడాడు. కోల్‌కతా వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో 101 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన కాసేపటికే కోహ్లీ ఔట్ అయ్యాడు. లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో అతడు.. 93 బంతుల్లో 102 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో రెండు సిక్స్‌లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. శతకం తర్వాత కోహ్లీ తనదైన శైలిలో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఇక కోహ్లీ సెంచరీ చేయడంపై అతడి సతీమణి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ సోషల్ మీడియాలో స్పందించారు. విరాట్ కోహ్లీ ఫొటోతో పాటు.. హార్ట్ సింబల్ ఏమోజీని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు.






# రుతురాజ్ గైక్వాడ్ సూపర్ షో..!



రుతురాజ్ గైక్వాడ్ తన కెరీర్‌లో తొలి వన్డే సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో అతడు ఈ ఫీట్ సాధించాడు. 52 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అతడు.. ఆపై మరో 25 బంతుల్లోనే మూడంకెల మార్కు చేరుకున్నాడు. సౌతాఫ్రికా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తుది జట్టులో తనకు చోటు కల్పించాల్సిందేనని సెలక్టర్లు సంకేతాలు ఇచ్చాడు. సెంచరీ చేసిన కాసేపటికే అతడు ఔట్ అయ్యాడు. టీమిండియా యంగ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ సాధించాడు. రాయ్‌పూర్ వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో శతకం సాధించాడు. తన కెరీర్‌లో తొలి వన్డే సెంచరీ కొట్టాడు. ప్రేక్షకులతో నిండిపోయిన రాయ్‌పూర్ స్టేడియంలో అతడు ఈ ఫీట్ సాధించాడు. సెంచరీ తర్వాత తనదైన శైలిలో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. నాలుగేళ్ల క్రితం భారత జట్టు తరఫున తొలిసారి మ్యాచ్ ఆడాడు గైక్వాడ్. కానీ అతడికి అడపాదడపా అవకాశాలు మాత్రమే వచ్చాయి. కొన్ని సార్లు జట్టులోకి ఎంపికైనా.. ప్లేయింగ్ లెవెన్‌లో మాత్రం చోటు దక్కేది కాదు. దీంతో జట్టు ప్రకటించిన ప్రతీసారి.. అతడి పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోయేది. అడపాదడపా జట్టులోకి వస్తున్న అతడు.. అవకాశాలను సరిగ్గా వినియోగించుకోలేకపోయాడు. కానీ ఈ సారి మాత్రం సత్తాచాటాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో దూరం కావడంతో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అనూహ్యంగా అతడు ఎంపికయ్యాడు. ఇటీవల దేశవాళీ క్రికెట్, ఇండియా ఏ తరఫున సత్తాచాటడంతో.. తుది జట్టులోకి తీసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో తొలి వన్డేలో చోటు దక్కించుకున్న అతడు నిరాశపరిచాడు. సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. కానీ రెండో వన్డేలో మాత్రం అదరగొట్టాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు.. విరాట్ కోహ్లీతో కలిసి అద్భుత భాగస్వామ్యం నెలకొల్పాడు. నిజానికి గైక్వాడ్.. ఇన్నింగ్స్‌ను నిదానంగానే ప్రారంభించారు. హాఫ్ సెంచరీ మార్కుకు చేరుకునేందుకు 52 బంతులు తీసుకున్నాడు. ఆ తర్వాత టాప్ గేర్‌లోకి వచ్చేశాడు. మరో 25 బంతుల్లోనే మరో హాఫ్ సెంచరీ కొట్టాడు. దీంతో 77 బంతుల్లోనే సెంచరీ మార్కుకు చేరుకున్నాడు. తన కెరీర్‌లో తొలి వన్డే సెంచరీ సాధించాడు. 83 బంతుల్లో 105 పరుగులు చేసిన తర్వాత మార్కో జాన్సెన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో గైక్వాడ్ 2 సిక్స్‌లు, 12 ఫోర్లు కొట్టాడు. తాజా ఇన్నింగ్స్‌తో టీమిండియా తుది జట్టులో తనకు చోటు ఇవ్వాల్సిందే.. అని సెలక్టర్లకు సంకేతం పంపించాడు రుతురాజ్.

**77 బంతుల్లోనే సెంచరీ**

## 'ధోనీని ఎప్పుడూ బలవంతం చెయ్యలేదు..



టీమిండియా దిగ్గజ ఆటగాళ్లు కోహ్లీ, రోహిత్ దేశవాళీ క్రికెట్ ఆడాలా వద్దా అనే దానిపై మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ అగార్కర్‌కు స్ట్రెయిట్ వార్నింగ్ ఇస్తూ, ధోనీని ఎప్పుడూ బలవంతం చేయలేదని, పెద్ద ఆటగాళ్ల మైండ్‌తో ఆడుకోవద్దని సూచించారు. దేశం కోసం ఫలితాలు ఇస్తున్న వారిని ఒత్తిడి చేయకూడదని అన్నారు. ఈ చర్చ జరుగుతున్న సమయంలోనే రోహిత్ రెండు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ చేస్తే.. విరాట్ కోహ్లి ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ చేశాడు. డొమెస్టిక్ క్రికెట్ ఆడాలా? లేదా? అన్న చర్చ వాడీవేడిగా కొనసాగుతోంది. ఈ సమయంలో మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. డొమెస్టిక్ క్రికెట్ ఆడే విషయంలో అజిత్ అగార్కర్‌కు స్ట్రెయిట్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా కోహ్లీ%-%రోహిత్‌లను విజయ్ హజారే ట్రోఫీలో ఆడించాలని బీసీసీఐ భావిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఈ ఇద్దరూ వన్డేలే ఆడుతున్నారు. ఫామ్, రిధమ్ కొనసాగాలంటే డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడాలి అనే అభిప్రాయం సెలెక్షన్ కమిటీలో ఉన్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఎమ్మెస్కే ప్రసాద్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ పాత రోజులను గుర్తు చేశాడు. ధోనీని ఎప్పుడూ బలవంతం చేయలేదని, కోహ్లి-రోహిత్ మైండ్‌తో ఆడుకోవద్దంటూ నేరుగా అగార్కర్‌ను ఉద్దేశిస్తూ చెప్పాడు. ఎమ్మెస్కే ప్రసాద్ చీఫ్ సెలెక్టర్‌గా ఉన్నప్పుడే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తమ కెరీర్‌లో పీక్ పర్ఫార్మెన్స్ చేయడం విశేషం. "అంత పెద్ద ప్లేయర్ల మైండ్‌తో ఆడుకోవద్దు. వాళ్లే దేశం కోసం రిజల్ట్స్ ఇస్తున్నారు. యంగ్‌స్టర్స్ కాదు. వాళ్లు నేషనల్ డ్యూటీలో లేని సమయంలో డొమెస్టిక్ ఆడితే మంచిదే కానీ, ప్రతిసారి ఈ విషయం మాట్లాడటం సరైంది కాదు. మేము ఎప్పుడూ ధోనీని డొమెస్టిక్ క్రికెట్ ఆడు అని ఒత్తిడి చేయలేదు. అతను అవసరం అనిపించినప్పుడు ఆడేవాడు. క్లియర్ కమ్యూనికేషన్ ఉండాలి. లేదంటే పర్ఫార్మ్-ఆర్-పెరిష్ పాలసీ పెట్టాలి. కన్ఫ్యూజన్‌కు చోటు ఉండకూడదు" అని ఎమ్మెస్కే అన్నాడు.

# అత్తింటిలో సమంతకు ఘన స్వాగతం..



సమంత – రాజ్ నిడిమోరు కోయంబత్తూరులోని ఈషా యోగా సెంటర్‌లో డిసెంబర్ 1న వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత కొత్త కోడలిని స్వాగతిస్తూ రాజ్ కుటుంబం కలిసి దిగిన ఫ్యామిలీ ఫోటోను ఆయన సోదరి శీతల్ షేర్ చేయడంతో అది వైరల్ అయింది. ఫోటోలో శీతల్ భర్త కనిపించకపోవడం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. శీతల్ సమంతను జీవితాంతం అండగా ఉంటామని ఎమోషనల్ నోట్ రాయగా సమంత "లవ్ యూ" అని స్పందించింది. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వివాహం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ దర్శక నిర్మాత రాజ్ నిడిమోరుతో ఏడాదిన్నరగా వినిపిస్తున్న డేటింగ్ రూమర్స్‌కు ముగింపు పలుకుతూ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత డిసెంబర్ 1న అధికారికంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. కోయంబత్తూరులోని ఈషా యోగా సెంటర్‌లో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వివాహం, సినీ ప్రపంచంలోనే కాదు, సామాన్య ప్రేక్షకుల్లోనూ పెద్ద చర్చగా మారింది. అగ్నిసాక్షిగా జరిగిన ఈ పెళ్లి సింపుల్‌గా, సంప్రదాయబద్ధంగా సాగింది. ఈ ప్రత్యేక సందర్భానికి చాలా తక్కువ మందిని మాత్రమే ఆహ్వానించినప్పటికీ, పెళ్లి ఫోటోలు బయటకు రావడంతో సోషల్ మీడియా మొత్తం సమంత పెళ్లి హడావుడితో నిండిపోయింది. పెళ్లి పూర్తయ్యాక సమంత మొదటిసారి భర్తతో కలిసి అత్తింటికి వెళ్లిన ఫోటోలు బయటకు వచ్చాయి. కొత్త కోడలిని స్వాగతించేందుకు రాజ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు కనిపిస్తోంది. ఈ సందర్భంగా దిగిన ఒక ఫ్యామిలీ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆ ఫోటోను స్వయంగా రాజ్ సోదరి శీతల్ నిడిమోరు షేర్ చేసింది. ఫోటోలో సమంత, రాజ్, ఆయన తల్లిదండ్రులు, శీతల్, ఆమె ముగ్గురు కుమారులు కనిపిస్తుండగా, శీతల్ భర్త మాత్రం కనిపించకపోవడం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోను షేర్ చేస్తూ శీతల్ ఎంతో ఎమోషనల్‌గా రాసిన మాటలు అందరినీ కదిలించాయి. "నా ఆనందాన్ని వ్యక్తపరచడానికి మాటలు సరిపోవు. నేటితో మా కుటుంబం సంపూర్ణమైంది. సమంత%-%రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరుకుంటున్నా. పరస్పర గౌరవం, నిజాయతీ ఉన్నప్పుడే వివాహ జీవితం అందంగా మారుతుంది. సమంతకు మేమంతా జీవితాంతం అండగా ఉంటాం" అని ఆమె పేర్కొంది. ఈ పోస్ట్‌పై సమంత కూడా ప్రేమతో స్పందిస్తూ "లవ్ యు" అని రిప్లై ఇచ్చింది. దీంతో ఈ కొత్త కుటుంబ బాండ్‌పై నెటిజన్లు ఎమోషనల్‌గా కామెంట్లు చేస్తున్నారు. "ఇదే సమంత కొత్త ఫ్యామిలీ", "కోడలిని ఇలా స్వాగతించడం చాలా అరుదు", "సమంత నిజంగా ఈసారి ఇంటికే వెళ్లింది" వంటి కామెంట్లు కనిపిస్తున్నాయి. సమంత –రాజ్ జరిగిన ప్రదేశం కూడా నెటిజన్లలో ఆసక్తి రేకెత్తిస్తోంది. సమంత క్రిస్టియన్ అయినప్పటికీ ఆమె లింగ దేవత పట్ల ఉన్న ఆధ్యాత్మిక నమ్మకం కారణంగానే తమ వివాహం ఇషాలో జరగాలని నిర్ణయించినట్టు కుటుంబ వర్గాల సమాచారం. గతంలో కష్టకాలంలో సమంత తరచూ లింగ భైరవి ఆలయాన్ని సందర్శించడం, ధ్యానం చేయడం, ఆ దైవ అనుభూతి తనకు ధైర్యం ఇచ్చిందని ఆమె పలు సందర్భాల్లో చెప్పిన విషయం తెలిసిందే. ఈ కారణంగానే జీవితంలో కొత్త అధ్యాయానికి ఆధ్యాత్మికశక్తి మొదలు పెట్టడమే మంచిదని భావించి సమంత – రాజ్ తమ పెళ్లిని ఇషా ఆశ్రమంలో చేసుకున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చగా మారింది. పెళ్లి, ఫ్యామిలీ ఫోటోలు, శీతల్ ఎమోషనల్ మెసేజ్ ఇవన్నీ కలిపి సమంత రెండో ఇన్నింగ్స్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

**ఆడపడుచు పోస్ట్‌కి సామ్ లవ్‌లీ రిప్లయ్**



# మరోసారి ఐటెమ్ గర్ల్‌గా మారిన బుట్టబొమ్మ..



పూజా హెగ్డే ఇటీవల వరుస ఫ్లాప్‌లతో హీరోయిన్‌గా అవకాశాలు తగ్గినా, స్పెషల్ సాంగ్స్‌తో మళ్లీ క్రేజ్ పెంచుకుంటోంది. రజనీకాంత్ 'కూలీ'లోని 'మౌనిక' పాట విజయంతో ఆమెకు కొత్త ఆఫర్లు వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ - అట్లీ కాంబోలో తెరకెక్కుతున్న భారీ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌కు పూజాను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఆమెకు సుమారు 5 కోట్లు పారితోషికం ఇస్తున్నారని టాక్. ఇదిలా ఉండగా, ఆమె షేర్ చేసిన తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వై-రల్ అయ్యాయి. పూజా మరోసారి గ్లామర్‌తో, స్టైల్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోలందరి సరసన నటించిన పూజా హెగ్డే, తన అందం, గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. అల్లు అర్జున్ , మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో ఆమె స్క్రీన్ షేర్ చేసిన విషయంలో ఎవరూ సరితూగలేరు. తన కెరీర్ పీక్‌లో ఉన్నప్పటికీ, కొన్ని కీలక సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడకపోవడం పూజా కెరీర్‌కు అడ్డంకిగా మారింది. అయితే ఆమె స్టార్ ఇమేజ్ మాత్రం తగ్గలేదు. వెండితెరపై కనిపించే ప్రతిసారీ ఆమె గ్లామర్, ఎనర్జీ ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూనే ఉన్నాయి. అయితే వరుస ఫ్లాప్‌ల కారణంగా అవకాశాలు కాస్త తగ్గడం పూజా కెరీర్ డల్ అయిపోయింది. ఈ దశలో చాలామంది నటీమణులు పరిశ్రమ నుంచి దూరమవుతారు. కానీ పూజా తీసుకున్న నిర్ణయం మాత్రం పూర్తిగా భిన్నం. హీరోయిన్‌గా కాకపోయినా, ప్రత్యేక పాటలు, ప్రత్యేక పాత్రలు చేస్తూ ప్రేక్షకుల ముందు కనిపిస్తూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని ఆమె నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం ఇప్పుడు ఆమె కెరీర్‌కు కొత్త దారిని తెరిచింది. ఇటీవల రజనీకాంత్ 'కూలీ' చిత్రంలోని 'మౌనిక' సాంగ్‌లో పూజా కనిపించగా, ఆ పాట సౌత్ అంతటా వైరల్ అయింది. ఆమె డాన్స్, స్టైల్, స్క్రీన్ గ్లామర్ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ పాట సక్సెస్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ఓ స్పెషల్ సాంగ్ కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రత్యేక గీతం కోసం పూజాకు సుమారు 5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఐటెమ్ సాంగ్ కోసం హీరోయిన్లకు ఇంత భారీ రేమ్యునరేషన్ ఇవ్వడం అరుదుబీ ఇది పూజా మార్కెట్ ఇంకా ఎంత బలంగా ఉందో చూపిస్తోంది. సినిమాల విషయంలో ఎదురైన వెనుకడుగులు ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం పూజా ఎవ్వర్‌గ్రీన్‌గా ఫ్యాన్స్ టచ్‌లోనే ఉంది. తాజాగా డిసెంబర్ నెలను స్వాగతిస్తూ ఆమె షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. తాను ఉన్న ఇరుకైన హాల్వేలో నిలబడి వైట్ స్వెట్టర్, నేవీ బ్లూ ట్రౌజర్స్, సింపుల్ వైట్ షూల్లో కనిపించిన ఆమె, చిన్న బ్లాక్ స్లింగ్ బ్యాగ్‌తో స్టైలిష్ టచ్ ఇచ్చింది. "మూవింగ్ తో డిసెంబర్" అంటూ పెట్టిన క్యాప్షన్ అభిమానులను ఆకట్టుకుంది.

**ఏకంగా రూ.5కోట్ల రెమ్యునరేషన్!**

# 'అఖండ 3' లోడింగ్..




బాలకృష్ణ - బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2: తాండవం' విడుదలకు సిద్ధమవుతుండగా, ఇప్పుడు అఖండ 3 టైటిల్ లీక్ పెద్ద సంచలనంగా మారింది. సంగీత దర్శకుడు తమన్ షేర్ చేసిన ఫొటోలో బ్యాక్‌డ్రాప్‌లో కనిపించిన "జై అఖండ" పదాలు, ఇదే సీక్వెల్ టైటిల్ అని అభిమానుల సందేహాలు రేకెత్తించాయి. అఖండ 2 క్లైమాక్స్‌లో మూడో భాగంపై హింట్ ఉంటుందని చిత్రబృందం పరోక్షంగా చెప్పిన నేపథ్యంలో, ఈ లీక్ సోషల్ మీడియాలో భారీ హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ "డబుల్ ట్రీట్ వచ్చేసింది" అంటూ ఉత్సాహంగా కామెంట్లు చేస్తున్నారు. మాస్ గాడ్ నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటేనే టాలీవుడ్‌లో ప్రత్యేకమైన ఆరా క్రియేట్ అవుతుంది. వారి కాంబో అంటే అభిమానులకు అది సినిమా కాదు పండుగ, జోష్, పూనకం. సింహా, లెజెండ్, అఖండ వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ఇప్పుడు ఈ జంట మళ్లీ ' అఖండ 2 : తాండవం'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. డిసెంబర్ 5న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే ట్రైలర్, టీజర్లు, మ్యూజిక్ అప్డేట్లతో ఆకాశమే హద్దు అన్నట్టుగా అంచనాలు పెంచింది. అంతేకాదు, డిసెంబర్ 4 నుంచే పెయిడ్ ప్రీమియర్లు కూడా ఉండటంతో హైప్ మరింత పెరిగిపోయింది. చిత్ర బృందం కూడా "ఈసారి బాలయ్య మరింత రౌద్రంగా, మరింత ఆధ్యాత్మికంగా కనిపిస్తారు" అంటూ అదనపు హీట్ క్రియేట్ చేస్తోంది. పరిశ్రమలో కూడా ఈ సినిమా కలెక్షన్ల విషయంలో భారీ నమ్మకంతో ఉంది. అఖండ 2 ప్రీ%-%రిలీజ్ బిజినెస్ కూడా రికార్డ్ స్థాయిలో జరగడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం సంచలనాలు సృష్టిస్తుందనే వాతావరణం ఏర్పడింది.

# సంక్రాంతి రేసులోకి శర్వానంద్..




2026 సంక్రాంతికి టాలీవుడ్‌లో తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే అర డజను చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉండగా.. ఇప్పుడు కొత్తగా శర్వానంద్ నటిస్తున్న 'నారీ నారీ నడుమ మురారి' మూవీ కూడా పొంగల్ రేసులోకి వస్తోంది. నిర్మాత అనిల్ సుంకర ట్వీట్లు ఈ విషయాన్ని సూచిస్తున్నాయి. గతంలో శర్వానంద్ రెండుసార్లు సంక్రాంతికి విజయాలు సాధించారు. ఈసారి హ్యాట్రిక్ హిట్ కొట్టడానికి శర్వా బరిలో నిలుస్తున్నారు. 2026 సంక్రాంతి కోసం టాలీవుడ్ లో తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే అర డజను సినిమాలు కర్చీఫులు వేసుకొని కూర్చున్నాయి. ఏ మూవీ కూడా వెనక్కి తగ్గడం లేదు. విడుదలకు గట్టిగా నెల రోజులే ఉండటంతో, మేకర్స్ ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టేశారు. టీజర్, సాంగ్స్ అంటూ హడావిడి చేస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేసిన సినిమాలకే థియేటర్లు ఎలా అడ్జస్ట్ చేస్తారో అనే చర్చలు జరుగుతున్న తరుణంలో, ఇప్పుడు కొత్తగా రేసులోకి మరో మూవీ వచ్చి చేరబోతోంది. శర్వానంద్ ప్రస్తుతం నటిస్తున్న సినిమాలలో ' నారీ నారీ నడుమ మురారి '. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయనున్నట్లు కొన్ని రోజుల క్రిందట అధికారిక పోస్టర్ ద్వారా ప్రకటించారు. కానీ ఆ తర్వాత చప్పుడు చేయకపోవడంతో పెద్ద పండక్కి రాకపోవచ్చని అందరూ అనుకున్నారు. అయితే ఇప్పుడు మళ్లీ పొంగల్ బరిలో దింపుతున్నట్లు నిర్మాత హింట్ ఇస్తున్నారు. "2016 సంక్రాంతి సినిమా ఫలితాలు ఎవరికైనా గుర్తున్నాయా? 2017 సంక్రాంతి సినిమాల సంగతేంటి? అంటూ అనిల్ సుంకర ట్వీట్లు చేశా-ారు. 2016 పండక్కి వచ్చిన 'సోగ్గాడే చిన్ని నాయనా', 'నాన్నకు ప్రేమతో', 'డిక్టేటర్', 'ఎక్స్ ప్రెస్ రాజా' చిత్రాలు రిలీజ్ అయ్యాయి. అన్నీ మంచి విజయం సాధించాయి. వాటిల్లో 'సోగ్గాడే చిన్ని నాయనా' విన్నర్ గా నిలిచింది. 2017లో 'ఖైదీ నెం.1' 'గౌతమీ పుత్ర శాతకర్ణి', 'శతమానం భవతి' చిత్రాలు విడుదలై, సక్సెస్ అందుకున్నాయి. రెండు సార్లు సంక్రాంతి సీజన్లలో హిట్లు కొట్టిన శర్వానంద్.. ఇప్పుడు 'నారీ నారీ నడుమ మురారి' మూవీతో మరోసారి పండగ బరిలో దిగడానికి రెడీ అవుతున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com